జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త
తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి వెళతాం - ఎడిటర్

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

మంగళవారం | 18-06-2024 శ్రీకాకుళం సంపుటి: 2 సంచిక: 48 పేజీలు: 4 వెల : రూ.7



జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త

తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త
తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి వెళతాం - ఎడిటర్

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

మంగళవరం | 18-06-2024 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 48 పేజీలు: 4 వెల : రూ.7

## బాబాయ్.. అబ్బాయ్‌లకు..

# జన నీరాజనం



*** మంత్రులుగా బాధ్యతల స్వీకరణ అనంతరం తొలిసారి జిల్లాకు * విశాఖ నుంచే అపూర్వ స్వాగతం * నిమ్మాడ వరకూ భారీ ర్యాలీ * ఎర్రన్నాయుడు ఘాట్‌లో నివాళి * సిక్కోలువాసుల ఆశీర్వాదంతోనే మంత్రినయ్యా: రామ్మోహన్‌నాయుడు * సాగునీటి వ్యవస్థను గాడిలో పెడతా: వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు**

**శ్రీకాకుళం, జూన్ 17 (వార్త):** రాష్ట్ర మంత్రిగా కింజరాపు అచ్చెన్నాయుడు, కేంద్ర మంత్రిగా కింజరాపు రామ్మోహన్‌నాయుడు, పదవులు చేపట్టి తొలిసారి సోమవారం జిల్లాకు రావడంతో బాబాయ్.. అబ్బాయిలకు పూర్వ స్వాగతం పలికారు. విశాఖ విమానాశ్రయం నుంచి వారికి ఘన స్వాగతం పలికి వందలాది వాహనాలతో భారీ ర్యాలీగా స్వగ్రామమైన నిమ్మాడ తరలివచ్చారు. విశాఖ నుంచి నిమ్మాడ వరకూ జాతీయ రహదారి వాహనాలతో నిండిపోయింది. పైడిభీమవరం నుంచి నిమ్మాడ జాతీయ రహదారి జనసంద్రమైంది. ప్రజలు మంత్రులకు పుష్పగుచ్ఛాలు అందించేందుకు పోటీ పడ్డారు. శ్రీకాకుళం ఏడురోడ్ల కూడలి వద్ద ఎర్రన్నాయుడు విగ్రహానికి ఇద్దరు మంత్రులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నిమ్మాడ చేరుకున్నారు. అబ్బాయి, బాబాయిలు ముందుగా దివంగత నేత ఎర్రన్నాయుడు కాంస్య విగ్రహానికి, ఎర్రన్నాయుడు ఘాట్‌కు వెళ్లి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మడపాం టోల్‌ప్లాజా వద్ద నియోజకవర్గ కూటమి నాయకులు ఘన స్వాగతం తెలిపారు. ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్యక ర్తలు, నాయకులు ద్విచక్ర వాహనాలతో మడపాం నుంచి నిమ్మాడ వరకు ర్యాలీలో పాల్గొన్నారు. అలాగే పట్టణంలో మంత్రులకు గజమాలతో ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి సత్కరించారు. విశాఖలోని విమానాశ్రయంలో పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఘనంగా స్వాగతం పలికారు. అలాగే జిల్లా ముఖద్వారం పైడి భీమవరం వద్ద ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పల నాయుడు ఆధ్వర్యంలో టీడీపీ కార్యకర్తలు, నాయకులు, బీజేపీ, జన సేన నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు.







## సాగునీటి వ్యవస్థను గాడిలో పెడతా:

### రాష్ట్ర వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు

అన్ని శాఖల మంత్రుల సహకారంతో జిల్లాలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. సాగునీటి పారుదల వ్యవస్థను గాడిలో పెట్టి ప్రతి ఎకరాకు సాగునీరందిస్తామన్నారు. మత్స్యకారులు వలస వెళ్లకుండా జెట్టీలు నిర్మిస్తామని తెలిపారు. చంద్రబాబు సహకారంతో ఇచ్ఛాపురం నుంచి విశాఖ వరకు కోస్టల్ కారిడార్ కింద నాలుగు వరుసల రహదారి నిర్మిస్తామని చెప్పారు. శ్రీకాకుళం-ఆమదాలవలస రోడ్డు నిర్మాణాన్ని పూర్తిచేస్తామన్నారు. కోడి రామ్మూర్తి స్టేడియాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుతామని, రామ్మోహన్‌నాయుడి ద్వారా కేంద్రం నుంచి జిల్లాకు ఎక్కువగా నిధులు రప్పిస్తామని తెలిపారు. ఒకే కుటుంబానికి కేంద్ర, రాష్ట్ర మంత్రి పదవులు ఇవ్వడం సాధారణ విషయం కాదు. పెద్దల నమ్మకాన్ని కచ్చితంగా కాపాడుకుంటామని అచ్చెన్నాయుడు అన్నారు.

## సిక్కోలువాసుల ఆశీర్వాదంతోనే మంత్రినయ్యా

### కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు

సిక్కోలు వాసుల ఆశీర్వాదంతో చిన్న వయసులోనే కేంద్ర మంత్రినయ్యానని, ప్రతిఒక్కరికీ రుణపడి ఉంటానని కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు అన్నారు. ఏడు రోడ్ల కూడలి వద్ద ఆయన మాట్లాడుతూ జిల్లా సమగ్రాభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. పరిశ్రమల్ని తీసుకొచ్చి యువతకు ఉపాధి అవకాశాలు చూపుతామని, రైల్వే వ్యవస్థ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.







శ్రీకాకుళంలో మొట్టమొదటి సారిగా ఫైబ్రోస్కాన్ (ప్రత్యేకమైన లివర్ స్కాన్
ఇప్పుడు మన జెమ్స్ హాస్పిటల్ నందు అందుబాటులో వుంది.

# FibroScan® mini 430

## ఫైబ్రోస్కాన్ ద్వారా లివర్ ధృడత్వం మరియు కొవ్వుశాతాన్ని పరిక్షించి దీర్ఘకాలిక లివర్ వ్యాధి తొలిదశలోనే కనుగొని వైద్యం అందించి తగ్గించుకోవచ్చు



## ఫైబ్రోస్కాన్ ఎవరికి చెయ్యాలి?

ఫ్యాటి లివర్
(ఊబకాయం, అధిక కొలస్ట్రాల్, షుగర్ వ్యాధి)
మద్యపానం (ఆల్కహాల్) వలన వచ్చే లివర్ వ్యాధి?
హెపటైటిస్ - బి
హెపటైటిస్ - సి
దీర్ఘకాలికమైన లివర్ వ్యాధి

~~5000/-~~



**ఉచితం**

తేది : 18-06-2024
ఉ॥ 10 గం॥ల నుండి
మ॥ 2 గం॥ల వరకు



**Dr. P. Sri Harsha**
M.D.D.M, Medical Gastroenterology
Consultant Medical Gastroenterologist

GREAT EASTERN MEDICAL SCHOOL SRIKAKULAM
G E M S
VERITAS
CURO CURA

# జెమ్స్ హాస్పిటల్

**గ్యాస్ట్రో & లివర్‌కేర్ సెంటర్**
రాగోలు, శ్రీకాకుళం
ఫోన్: 6309990630, 6309991050 / 60

## ఘనంగా నీలమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవం

**సంతబొమ్మాళి, జూన్ 17(వార్త):** నౌపడలో నీలమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం ప్రత్యేక పూజలు, మహిళలచే కుంకుమ పూజ సహస్ర నామార్చన నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం, రాత్రి భజన, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.




# వాహ్వా.. కోవా




* ఔషధ విలువలు.. మందస కోవా సొంతం
* 150 ఏళ్ల నుంచి తయారీ
* విదేశీయులకు కూడా అతి ఇష్టం
* నిత్యం ఇతర ప్రాంతాలకు ఎగుమతి

**మందస, జూన్17 (వార్త):** తూర్పు కనుమల్లో మహేంద్రగిరులు అత్యంత ఎత్తైన పర్వత శ్రేణులు. ఎంతో ప్రాశస్త్యమైన పంచపాండవుల ఆలయాలు ఇక్కడనే ఉన్నాయి. మహేంద్రగిరుల్లో విలువైన ఔషధమొక్కలున్నాయి. మహేంద్రగిరులకు ఆనించి, దిగువ ప్రాంంతంలో మందస మండలం ఉంది. అలాగే ఒడిశా సరిహద్దు గ్రామాలు కూడా ఉన్నాయి. తూర్పు కనుమల్లోని విస్తారమైన అటవీ ప్రాంతం మందసకు వరకు విస్తరించి ఉంది. ఈ అడవుల్లోకి ఆవులు, గేదెలు మేతకు వెళ్తాయి. గడ్డితో పాటు ఔషధ మొక్కలను కూడా తింటాయి. వీటి పాలతోనే తయారవుతున్న 'మందస కోవా' ఎంతో ప్రసిద్ధి చెందింది. ఈ ప్రాంతీయులు ఇతర ప్రాంతాలకు నిత్యం మందస కోవాను తీసుకెళ్తారు. మందస కోవాకు రాష్ట్రస్థాయిలో కూడా ప్రత్యేక గుర్తింపు ఉంది. శ్రీకాకుళం జిల్లాలోని మందస పట్టణం పాలకోవాకు ఎంతో ప్రసిద్ధి గాంచింది. ఎన్నో ఏళ్లుగా తయారవుతున్న ఈ కోవాకు ఎనలేని చరిత్ర ఉంది. కోవా తియ్యదనానికి జాతీయ స్థాయిలో పేరుంది. చాలా ప్రాంతాల్లో కోవాను తయారు చేస్తుంటారు కానీ, మందస కోవాకు మాత్రమే మంచి శ్రేష్టత, నాణ్యత, రుచి, సువాసన కలిగి ఉంటుంది. దీంతోనే ఇక్కడి కోవాకు చాలా డిమాండ్ ఉంది. మందస సంస్థానాన్ని రాజులు పరిపాలించే రోజుల్లో వారు శాఖాహార ఆధారిత భోజనాన్నే ఎక్కువగా చేసేవారు. పాలతో తయారు చేసిన ఎటువంటి పదార్థామైనా వీరికి ఎక్కువగా ఇష్టం. అప్పటి రోజుల్లో రాజుల మెప్పు పొందడానికి వంట మనుషులు పోటీ పడేవారు. వారి చేసిన వంటకాల్లో కోవా వంటకాన్నే రాజులు ఎక్కువగా తినేవారు. అంతేకాదు, మందస సంస్థానానికి వచ్చే విదేశీయులు, అతిథులకు పాలకోవానే ఎక్కువగా తినడానికి పెడుతున్న సమయంలో వారు కూడా ఈ వంటకాన్ని ఇష్టపడుతుండడంతో, క్రమేపి పాలకోవాకు ఆదరణ పెరిగిందని పెద్దలు చెబుతారు. ఒకప్పుడు రాజుల ఆహారంగా తయారయ్యే పాలకోవా ఇప్పుడు ప్రజల మనసు దోచే తిండి పదార్థంగా మారిందంటే ఎంత ప్రాచుర్యం దక్కిందో అర్థం చేసుకోవచ్చును. పాల కోవాతో పాటు బిళ్లకోవాను ఉత్పత్తిదారులు తయారు చేస్తున్నారు. రాజుల తరువాత మందస సంస్థానాన్ని జమీందారులు కూడా పాలించారు. వారి హయాంలో కూడా మందస కోవాకు ఎంతో ప్రాచుర్యం దక్కింది. రాజులు, జమీందారుల పోయినా, వారి హయాంలో ఎంతో గుర్తింపు ఉన్న కోవా నేటికీ ఆదరణ, నాణ్యత, వన్నె తగ్గకుండా నోరూరిస్తూనే ఉంది.




### ఔషధ కోవాగా ప్రసిద్ధి..

మందస ప్రాంతంలోని ఆవులు, గేదెలు మహేంద్రగిరుల్లో మేతకు వెళ్తాయి. అక్కడ లభించే అశ్వగంధి, సర్పగంధి. నేలఉసిరి, సుగంధపాల, వశ, శతావరి, కృష్ణతులసి, పాషాణబేణి, తుత్తురబెండ, పులిదుంప, నేలకాకర, శతావరిదుంప, తాడికాయ, కాడిపాల, తిప్పతీగ, విప్ప తదితర వందలాది మొక్కల ఆకులను ఆవులు, గేదెలు మేస్తాయి. ఆయా మొక్కల నుంచి ఆకులు వేర్లు, కాండం, బెరుడు, పువ్వులు, కాయలు, పండ్లు వంటిని కూడా ఆహారంగా తింటాయి. అటువంటి మొక్కల నుంచి లభ్యమయ్యే ఔషధాలు తిన్న ఆవులు, గేదెల నుంచి లభ్యమయ్యే పాలు ఔషధ విలువలు కలిగి ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ఈ పాల నుంచే మందస కోవా తయారవుతుంది. అందుకే మందస కోవా ఔషధకోవాగా ప్రసిద్ధి గాంచింది. నాటికి, నేటికీ మందస కోవాకు తగ్గని గిరాకీ మందస కోవాను స్వీటుగా తినడానికే కాదు, విందు, వినోదాల్లో కూడా వినియోగిస్తున్నారు. డిమాండ్ తగిన విధంగా పాలు దొరకకపోవడంతో ఉత్పత్తి తగినంతగా లేదు. కోవా కావాలంటే 10 నుంచి 15 రోజుల ముందుగానే ఆర్డర్ చేసుకోవాల్సి ఉంటుంది. కోవా ఎక్కువ రోజులు నిలువ ఉంచకూడదు. ప్రస్తుతం కోవా తయారీ కుటీర పరిశ్రమగా మారింది. కోవాకు డిమాండ్ పెరగడంతో పాడి పరిశ్రమ కూడా అభివృద్ధి చెందుతోంది. ప్రత్యక్షంగా, పరో క్షంగా వేల మందికి ఉపాధి దొరుకుతోంది. కోవా కిలో 200 రూపాయల వరకు ధర పలుకుతోంది. బిళ్లకోవా కేజీ రెండు వందల రూపాయలకు దాటించి ఉంది. పండగ, వివాహాల రోజుల్లో కోవాకు మంచి డిమాండ్ ఉంటోంది. తయారైన కొద్ది గంటల్లోనే అమ్ముడైపోతోంది. పక్క రాష్ట్రమైన ఒడిశాతో పాటు వేర్వేరు ప్రాంతాల్లో ఉన్న మందస ప్రాంతప్రజలు కోవాను ఎక్కువగా తీసుకెళ్తుంటారు.



### మందస కోవాకు ఘన చరిత్ర



మందస కోవాకు ఘన చరిత్ర ఉంది. రాజులు, జమీందారుల హయం నుంచి మందసలో కోవా తయారు చేస్తున్నారు. దాదాపుగా ఒడిశా నుంచి కోవా తయారు నేర్చుకుని, ఈ ప్రాంతంలో అభివృద్ధి చేయడంతో ఎంతో ప్రసిద్ధి చెందింది.

**– బెస్త కామేశ్వరరావు, అధ్యక్షుడు, మహేంద్రరైతు సంఘం, మందస**

### తరుచుగా కోవా తింటూనే ఉంటాం



మందస కోవాను చిన్నప్పటి నుంచీ తింటూనే ఉన్నాం. ఎంత తిన్నప్పటికీ మనసు తరగదు. దాదాపుగా ప్రతీ రోజూ స్నేహితులు, విందులు, వినోదాలంటూ కోవాను తింటుంటాం. మందస కోవాకు మంచి గిరాకీ ఉంది. ఇతర రాష్ట్రాల నుంచి కూడా వస్తుంటారు. మందస చరిత్రలో కోవాకు సముచితస్థానం దక్కడం విశేషం.

**– ప్రమోద్ కుమార్ సాహు, మందస**

# లీడర్ చిగిలిపల్లి

* కూన వర్గంలో ఆత్మ విశ్వాసం నింపిన రామ్మోహన్
* పొందూరు మండలంలో వన్ మ్యాన్ షో
* కార్యకర్తలను ఉత్తేజ పరచడంలో సఫలం
* ఫలితంగా ఆమదాలవలసలో టీడీపీ విజయం



**పొందూరు, జూన్ 17 (వార్త):** అమదాలవలన నియోజకవర్గంలో పొందూరు మండలానికి ఒక ప్రత్యేక గుర్తింపు ఉంది. పొందూరులో ఏ పార్టీకి అనుకూలంగా ఉంటుందో ఆ పార్టీయే అధికారంలోకి ఉంటుంది. అనే నానుడి గత కొంత కాలంగా నడుస్తున్నాయి. 2019 సార్వత్రిక ఎన్నికలు, ఆ తర్వాత వైసీపీ ప్రభంజనం తర్వాత టీడీపీ మనుగడ ప్రశ్నార్థకంగా మారిన తరుణంలో కార్యకర్తల్లో నిరుత్సాహం, అవదులు లేని ఆకాశంలా తయారైంది. అటువంటి తరుణంలో కేడర్‌ను ఉత్సాహపరుస్తూ నేనున్నానంటూ గ్రామాల్లో అధికార పార్టీపై నిరుత్సాహంగా ఉన్న వారిని గుర్తించి వారికి భరోసా నిలవడమే కాకుండా వారి కష్టసుఖాలలో పాలుపంచుకుంటూ ముందుకు కదిలిన ఏకైక మండల నాయకుడు చిగిలిపల్లి రామ్మోహన్. పొందూరు మేజర్ పంచాయతీలో 10వేల ఓట్ల సామర్థ్యం ఉండడంతో అక్కడ కార్యకర్తలను ఏకతాటిపైకి తెచ్చి తెలుగుదేశం పార్టీ బీటలు వారకుండా అడ్డుపడిన వ్యక్తి రామ్మోహన్ అనడంలో అతిశయోక్తి లేదు. ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్‌కు అండగా ఉంటూ మండల పార్టీ అధ్యక్షుడిగా తనదైన ముద్ర వేసి గ్రామాల్లోని నాయకులను వైసీపీ నుంచి టీడీపీలో భాగస్వాములను చేసిన ఘనత చిగిలిపల్లికే దక్కుతుంది. ఎవరు గుర్తించినా, గుర్తించకపోయినా మా పార్టీ, మా నాయకుడు, మా కార్యకర్తలు అంటూ అనేక కార్యక్రమాలు నిర్వహించిన పార్టీని బలోపేతం చేయడమే కాకుండా కూన రవికుమార్‌కు ఇంత మెజార్టీ రావడంలో కీలకపాత్ర పొందూరు మండలానిదే కావడం, మండలంలో చిగిలిపల్లి చాకచక్యంగా వ్యవహరించడమే మూల కారణమంటూ కొందరు విజ్ఞులు అభిప్రాయపడుతున్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

జిల్లా వార్తలు



## దేశీయ విత్తనాలతో రైతులకు మేలు

**శ్రీకాకుళం టౌన్, జూన్ 17(వార్త):** ప్రకృతి వ్యవసాయ విభాగం ఆధ్వర్యంలో దేశీయ విత్తనాలు సదస్సును ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ప్రముఖ సహజ వ్యవసాయ విభాగం కన్వీనర్ దార్లపూడి రవి దేశీయ విత్తనాలు జూమ్ మీటింగ్ నిర్వహించారు. ప్రతి రైతు సహజ సిద్ధమైన పద్దతులను పాటించి వ్యవసాయ రంగంలో అధిక దిగుబడులు, మంచి ఆరోగ్యానికి పునాదులు వేయాలని కోరారు. వివిధ రకాల ఆకుకూరలు, కూరగాయలు,వరి రకాలు, వనమూలికలు, అటవీ జాతి రకాల విత్తనాల గురించి స్పష్టంగా వివరించారు. విత్తనాలు సేకరణ, వృద్ధి చెందించడం, ఔత్సాహిక రైతులకు పంచడం తదితర విషయాలను వివరించారు. దేశీయ విత్తనాలు కావాలంటే తనను సంప్రదించాలని కోరారు.

# త్యాగనిరతికి ప్రతీక బక్రీద్

### * మసీదుల్లో ప్రత్యేక నమాజ్
### * ముస్లిం సోదరులకు కలెక్టర్ శుభాకాంక్షలు



**శ్రీకాకుళం, జూన్17 (వార్త):**త్యాగనిరతికి ప్రతీక బక్రీద్ పండుగ అని శ్రీకాకుళం జామియా మసీదు కమిటీ నిర్వాహకులు మహబుల్లా ఖాన్, జియావుల్ రహ్మాన్ అన్నారు. బక్రీద్ సందర్భంగా జామియా మసీదులో ప్రత్యేక నమాజ్ చేశారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ ఇస్లాం మతం ఐదు మౌలిక సూత్రాలపై ఆధారపడి ఉందన్నారు. ఇందులో ఏ ఒక్కదాన్ని విస్మరించినా విశ్వాసం పరిపూర్ణం కాదని తెలిపారు. ముస్లిం ల రెండవ పెద్ద పండగగా చేసుకునే బక్రీద్ త్యాగాల సందేశాన్ని తెలియజేస్తుందన్నారు. దేవుడు చూపిన మార్గంలో నడవాలని ఈ పండగ తెలియ జేస్తుందని వారు సూచించారు. మానవ జీవితానికి పరమార్థం లభించాలంటే ప్రతిఒక్కరూ సేవా భావం కలిగి ఉండాలన్నారు. బక్రీద్ పండుగ సందర్బంగా శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ డాక్టర్ మంజీర జిలానీ సమాన్ జామియామసీద్‌ను సందర్శించి నమాజ్ చేశారు. ముస్లిమ్ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే పలాస, రణస్థలం, నరసన్నపేట, పలాస, ఇచ్ఛాపురం తదితర ప్రాంతాల్లో బక్రీద్‌ను పండుగను నిర్వహించారు.



**పలాస:**పలాసలోని బక్రీద్ పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. జామియా మసీదు అధ్యక్షుడు ఎస్కే భాష, కార్యదర్శి ఎస్కే బషీర్, సభ్యులు సయ్యద్ హుస్సేన్, మాజీ కార్యదర్శి సయ్యద్ షాహిద్, మహమ్మద్ షాబుద్దీన్, ఎస్కే తమిమ్, ఎస్కే జిలానీ, మహమ్మద్ ఫిరోజ్, షేక్ అన్వర్, షిర్ధోష్ ఖాన్, రాజేష్ ఖాన్ ఆధ్వర్యంలో ప్రత్యేక నమాజ్ చేశారు.









## శంకరన్న కోసం కాలినడకన సింహాచలం యాత్ర

**శ్రీకాకుళం టౌన్, జూన్ 17(వార్త):**అభిమానానికి హద్దులుండవు. తాము అభిమానించే హీరోలయినా, నాయకులయినా వారికోసం ప్రాణాలకు తెగించే అభిమానులను కూడా చూశాం. అటువంటి కోవలోకే వస్తాడు దమ్మలవీధికి చెందిన యువకుడు పొన్నాడ ప్రసాద్. ఎన్నికల్లో తన అభిమాన నాయకుడు గొండు శంకర్ అత్యధిక మెజారిటీతో గెలిస్తే కాలినడకన వచ్చి దర్శనం చేసుకుంటానని సింహాద్రి అప్పన్నకు మొక్కుకున్నాడు. ప్రజల అభిమానం, ఆదరణ, ఆ దేవుని కరుణాకటాక్షలతో ప్రసాద్ సంకల్పం నెరవేరింది. దీంతో తన మొక్కును చెల్లించుకునేందుకు పొన్నాడ ప్రసాద్ కాలినడకన సింహాచలం బయలుదేరి వెళ్లాడు. కాగా కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రి అచ్చెనాయుడులకు స్వాగతం పలికేందుకు విశాఖపట్నం వెళుతున్న శాసనసభ్యులు గొండు శంకర్ ఆనందపురం వద్ద పాదయాత్రతో సింహాచలం వెళుతున్న తన అభిమాని ప్రసాద్‌ను కలిసి సంఘీభావం తెలిపారు. తన విజయం కోసం అప్పన్నను మొక్కి దర్శనానికి వెళుతున్న ప్రసాద్‌ను అభినందిస్తూ సన్మానించారు. అభిమానుల అండదండలే తన విజయానికి కారణమని వారి రుణం జన్మజన్మలకు తీర్చుకోలేనిదని ఎమ్మెల్యే శంకర్ అన్నారు.

## టీడీపీకి రుణపడి ఉంటాం



**ఇచ్ఛాపురం, జూన్ 17 (వార్త):**రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడుగా గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ యాదవ్‌ని నియమించడం పట్ల యాదవ కులస్తులు టీడీపీకి రుణపడి ఉంటారని టీడీపీ శ్రీకాకుళం పట్టణ అధ్యక్షుడు కాళ్ల ధర్మారావు అన్నారు. కేంద్ర విమానయాన శాఖా మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు జిల్లాకు వస్తున్న సందర్భంగా యాదవ కులస్తులు పెద్ద ఎత్తున విశాఖపట్నం ఎయిర్‌పోర్టుకి చేరుకున్నారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడులకు స్వాగతం పలికారు. మురపాల కాళిదాసు ప్రత్యేకంగా తయారు చేయించిన గజామాల ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో జన్నెల సంతోష్ యాదవ్, బి.లోహిదాసు, దట్టి ఢిల్లీ, కోట రామారావు, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకులు పంపిణీ

**శ్రీకాకుళం టౌన్, జూన్ 17 (వార్త):** పిలుపు స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం అభినందనీయమని రణస్థలం మండలవిద్యాశాఖాధికారి ఎ.త్రినాథరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి సేవా సంస్థలు అందించే పథకాలను అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సహృదయ ఫౌండేషన్ ఫౌండర్ బిందు యుఎస్ఎ వారి ఆర్థిక సహాయంతో పిలుపు స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ చైర్మన్ జి రవికుమార్ ఆధ్వర్యంలో గురాయిపేట, పోతయ్యపేట గ్రామాల నిరుపేద కుటుంబాలకు రెండు నెలలకు సరిపడే నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లాలో పలు గ్రామాలు దత్తత తీసుకున్నామన్నారు. ఆయా గ్రామాలలో సుమారుగా వందమంది నిరుపేద మహిళలను ఎంపికచేసి టైలరింగ్ శిక్షణ ఇప్పించడమే గాకుండా రాయితీపై టైలరింగ్ మిషన్లు అందించి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. తీరప్రాంత గ్రామాలలో బీచ్ రోడ్డులో సోలార్ లైట్లు వేయించామని చెప్పారు. పైడిభీమవరం డీసీసీబీ మేనేజర్ నీరజా మాట్లాడుతూ నిరుపేద కుటుంబాల ఆర్థికాభివృద్ధికి ఇటువంటి సంస్థల సహకారం ఎంతో అవసరమన్నారు. సీఆర్ఎంటీ యు.శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతీ మహిళా తమ పిల్లలను బడికి పంపించి వారి బంగారు భవిష్యత్‌కి బాటలు వేయించాలన్నారు. కార్యక్రమంలో గ్రామ సంఘం అధ్యక్షురాలు, ఎఫ్ఈఒ పోలీసమ్మ, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## పలాసలో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేయండి

**పలాస జూన్ 17(వార్త):** పలాస మున్సిపాలిటీలో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు. ప్రస్తుతం కాశీబుగ్గ బస్టాండ్ వద్ద ఉన్న అన్నా క్యాంటీన్ ఆ ప్రాంతంలో ఉన్న వారికే సరిపోతుంది. పలాసలో అన్నా క్యాంటీన్ ఏర్పాటుచేసినట్టయితే ఆ ప్రాంతంలో ఉన్న పేదలకు మేలు కలుగుతుందని పలువురు చెబుతున్నారు. పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ఆ దిశగా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## రోడ్డు ప్రమాదంలో దంపతులకు గాయాలు




**పలాస, జూన్ 17 (వార్త):** కారు, మోటారు బైక్ ప్రమాదంలో పలాస మండలం బ్రాహ్మణతర్ల గ్రామానికి చెందిన భార్యాభర్తలకు గాయాలయ్యాయి. ఈ సంఘటన టెక్కలి దగ్గర శాసనం వద్ద చోటుచేసుకుంది. బ్రాహ్మణతర్లా గ్రామానికి చెందిన టీడీపీ నేత నర్సిపురం కృష్ణారావు, భార్య పాపమ్మతో కలిసి బైక్‌పై వెళుతుండగా, టెక్కలి దగ్గర శాసనం వద్ద వెనుకనుంచి కారు ఢీకొంది. క్షతగాత్రులను టెక్కలి ప్రభుత్వాసుపత్రిలో చికిత్స నిమిత్తం తరలించారు.

## నాటుసారా స్థావరాలపై సెబ్ దాడులు
### 1200 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం.
### 20 లీటర్ల నాటుసారా స్వాధీనం

**మందస, జూన్ 17 (వార్త):** సోంపేట స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఇన్స్పెక్టర్ ఆర్.జైభీమ్, సిబ్బందితో కలిసి మందస మండలం కొండాలోగాం పంచాయతీ పరిధిలో గల కారిగాం గ్రామ శివారులో నాటుసారా తయారీ కేంద్రాలపై సోమవారం దాడులు చేశారు. నాటుసారా తయారీకి సిద్ధంగా ఉంచిన 1200 లీటర్ల బెల్లం ఊటలను ధ్వంసం చేశారు. 20 లీటర్ల నాటుసారాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ నాటుసారా బట్టీలు ఎవరు నిర్వహిస్తున్నారన్న దానిపై సెబ్ అధికారులు విచారణ చేస్తున్నారు. ఈ దాడుల్లో సెబ్ సిబ్బంది మోహనరావు, కాంతారావు, యోగేశ్వర్రావు, భాను కుమార్, నాయుడు ఉన్నారు.



## వెంకన్న సన్నిధిలో కూచిపూడి నృత్య ప్రదర్శన



**శ్రీకాకుళం టౌన్, జూన్ 17 (వార్త):** శ్రీకాకుళం నగరంలోని దూదివారి వీధిలో ఉన్న వేంకటేశ్వరస్వామి సన్నిధిలో సోమవారం చిన్నారుల కూచిపూడి నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. కళారత్న స్వాతి సోమనాథ్ శిష్యులు, సంప్రదాయం కూచిపూడి గురుకులం గురువులు ఎన్.లీలాకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో ఈ నృత్య ప్రదర్శన నిర్వహించారు.

## అన్ని దానాల్లోనూ అన్నదానం మిన్న
### ఎస్ఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ సూర శ్రీనివాసరావు



**శ్రీకాకుళం టౌన్, జూన్ 17 (వార్త):** సమాజంలో అన్ని దానాల్లోనూ అన్నదానం మిన్న అని ఎస్ఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ సూర శ్రీనివాసరావు అన్నారు. త్రినాథ్ స్వామి మహెూత్సవాల సందర్భంగా నగరంలోని ఫాజుల్‌బాగ్ పేటలో ఉన్న రెడ్డిక వీధిలో సోమవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సూర శ్రీనివాసరావు మాట్లాడుతూ అన్నదానం కోటి గోవుల దాన ఫలితంతో సమానమైనదని పురాణాల్లో ఉందన్నారు. కార్యక్రమంలో స్థానిక పెద్దలు రామిరెడ్డి, గాంధీ తదితరులు పాల్గొన్నారు.


జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక



## ఆర్బీకేల్లో విత్తనాలు పంపిణీ



**బూర్జ, జూన్17 (వార్త):** అల్లెన, గుత్తావల్లి గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాల్లో రాయితీపై రైతులకు వరి విత్తనాలను మండల వ్యవసాయాధికారి రాజేశ్వరరావు, సిబ్బంది సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు మాట్లాడుతూ మొత్తం 16 రైతు భరోసా కేంద్రాలకు సుమారు 346 క్వింటాళ్ల వరి, పచ్చి రొట్ట విత్తనాలు వచ్చాయన్నారు. ఇంకా అవసరమైన రైతులు తమకు కావలసిన వరి రకాలు రిజిస్టర్ చేయించుకున్నట్టయితే పంపిణీ చేస్తామన్నారు. కార్యక్రమంలో వావిలాపల్లి రాంజీ, హనుమంతు గోవిందరాజు, పప్పల రామచంద్రరావు, గేదెల బాల చంద్రమౌలీశ్వరరావు, మురపాక సీతయ్య, జట్టు మహేశ్వరరావుఓ పాటు వీఏఏలు ప్రియాంక, కృష్ణారావు పాల్గొన్నారు.





## సరికొత్త లుక్‌లో..
# మిస్టర్ బచ్చన్


మాస్ రాజా రవితేజ నటిస్తున్న తాజా చిత్రం 'మిస్టర్ బచ్చన్' నుండి తాజాగా అదిరిపోయే ట్రీట్ ఇచ్చారు మేకర్స్. ఈ సినిమా నుండి షో రీల్ గ్లింప్స్ ను రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించిన మేకర్స్, దానిని తాజాగా రిలీజ్ చేశారు. నిమిషం పాటు ఉన్న ఈ వీడియో గ్లింప్స్ ను చూసి మాస్ రాజా అభిమానులు పండగ చేసుకుంటున్నారు. రవితేజ తనదైన మాస్ స్వాగ్‌తో రెచ్చిపోయాడు. ఈ వీడియో గ్లింప్స్‌లో రవితేజ సరికొత్త లుక్‌లో కనిపించాడు. ఇన్ కమ్ ట్యాక్స్ ఆఫీసర్‌గా ఆయన ఈ సినిమాలో చెలరేగిపోయి పర్ఫార్మ్ చేయనున్నట్లు ఈ షోరీల్ చూస్తే అర్థమవుతోంది. ఇక విలన్ పాత్రలో జగపతి బాబు కూడా టెర్రిఫిక్‌గా కనిపించారు. ఔట్ అండ్ ఔట్ మాస్ ఎలిమెంట్స్‌తో ఈ షోరీల్ రవితేజ ఫ్యాన్స్‌కి పిచ్చపిచ్చగా నచ్చేసింది. ఇక ఈ సినిమాలో భాగ్యశ్రీ బొర్సె హీరోయిన్ గా నటిస్తుండగా, ఆమె కూడా ఈ షోరీల్ గ్లింప్స్‌లో కనిపించింది. దర్శకుడు హరీష్ శంకర్ ఈసారి అభిమానులకు పూర్తి మాస్ మసాలా ఎంటర్టైనర్‌ని అందించబోతున్నట్లు ఈ గ్లింప్స్ వీడియో చూస్తే తెలుస్తోంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై టిజి.విశ్వప్రసాద్ ఈ సినిమాను ప్రొడ్యూస్ చేస్తున్నారు. ఈ మూవీకి మిక్కీ జే మేయర్ సంగీతం అందిస్తున్నారు.

# విడాకులు తీసుకోవడంలో తప్పులేదు..

## హీరోయిన్ సదా

జయంతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది అందాల భామ సదా. తేజ దర్శకత్వంలో వచ్చిన ఈ మంచి విజయాన్ని అందుకుంది. అప్పట్లో ఈ సెన్సేషన్ క్రియేట్ చేసింది. అందమైన ప్రేమకథగా తెరకెక్కిన ఈ సినిమాలో నితిన్ హీరోగా నటించాడు. ఈ చిత్రంలో తన నటనతో ప్రేక్షకులను మెప్పించింది సదా. జయం తర్వాత సదా వరుసగా ఆఫర్స్ అందుకుంది. తెలుగులో బ్యాక్ టు బ్యాక్ లు చేస్తూ ప్రేక్షకులను మెప్పించింది. తక్కువ సమయంలోనే సదా స్టార్ హీరోయిన్‌గా దూసుకుపోయింది. యంగ్ హీరోల దగ్గర నుంచి స్టార్ హీరోల వరకు చాలా సినిమాల్లో నటించింది ఈ చిన్నది. తన నటనతో పాటు అందంతోనూ ఆకట్టుకుంది ఈ అమ్మడు. తెలుగుతోపాటు తమిళ్ లోనూ చేసిన మూవీలు ప్రేక్షకులను ఆకట్టుకుంది. శంకర్ దర్శకత్వంలో వచ్చిన అపరిచితుడులో నటించి భారీ హిట్ అందుకుంది. పలు టీవీ షోల్లో పాల్గొంటుంది ఈ చిన్నది. ఇదిలా ఉంటే ఈ అమ్మడి వయసు పెరుగుతున్నా తరగని అందంతో కవ్విస్తుంది. అయితే సదా ఇంతవరకు పెళ్లి చేసుకోలేదు. తాజాగా సదా పెళ్లి గురించి షాకింగ్ కామెంట్స్ చేసింది. విడాకులు తీసుకోవడంలో తప్పులేదు అంటుంది సదా. 'ఇప్పుడు నేను స్వేచ్ఛగా ఉన్నాను, నాకు నచ్చిన పని చేసుకుంటున్నాను. ఈ ఫ్రీడమ్‌ను నేను పోగొట్టుకోవాలనుకోవడంలేదు. ఇప్పటివరకు తనకు నచ్చిన వ్యక్తి దొరకలేదు అని.. అందుకే పెళ్లి చేసుకోవాలనే ఫీలింగ్ కలగలేదు అని చెప్పుకొచ్చింది సదా. అలాగే అరేంజ్డ్ మ్యారేజ్ కాన్సెప్ట్‌కి వ్యతిరేకమని తెలిపింది. అస్సలు పరిచయం లేని వ్యక్తిని ఎలా పెళ్లి చేసుకుంటారు.? ఎలా కలిసి ఉంటారో నాకు అర్థం కావడం లేదు అని తెలిపింది. పెళ్లి చేసుకుంటే లవ్ మ్యారేజ్ చేసుకుంటానని తెలిపింది. తన పేరెంట్స్ ది కూడా లవ్ మ్యారేజ్ అని తెలిపింది. అలాగే పెళ్లి చేసుకున్న తర్వాత లైఫ్ సాగడం కష్టంగా ఉందని భావిస్తే.. పార్టనర్‌తో జర్నీ చాలా కష్టంగా అనిపిస్తే.. భరించలేకపోతే విడాకులు తీసుకోవడంలోనూ తప్పులేదు అంటుంది సదా. ఈ కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి.





## దివి గ్లామర్..
# నెక్స్ట్ లెవెల్

దివి వైద్య.. బిగ్ బాస్ తో ప్రేక్షకులకు మరింత దగ్గరైయ్యింది. సోషల్ మీడియా అయితే ఇంక చెప్పాల్సిన పని లేదు ఈ బ్యూటీ గ్లామర్ క్రేజ్ నెక్స్ట్ లెవల్‌నే. తాజాగా షార్ట్ షార్ట్ లో దిగిన ఈ అమ్మడి ఫొటోస్ చుసిన కుర్రకారు తెగ గింజేసుకుంటారు అంటే ఆశ్చర్యం లేదు. ట్రెడిషనల్ తో అందమైన ఫోటోలను పోస్ట్ చేసింది దివి.. ఈ ఫొటోస్ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. చిన్న చిన్న క్యారెక్టర్స్‌తో తెలుగుతెరకు పరిచమై.. ప్రేక్షకులకు అలరించిన దివి వైద్య.. బిగ్ బాస్ తో ప్రేక్షకులకు మరింత దగ్గరైయ్యింది. సోషల్ మీడియా ఈమె ఫాలోయింగ్ అయితే ఇంక చెప్పాల్సిన పని లేదు ఈ బ్యూటీ గ్లామర్ క్రేజ్ నెక్స్ట్ లెవల్ అనే చెప్పాలి. ఈ అమ్మడు ముందుగా మోడల్ గా కెరీర్ మొదలు పెట్టింది. ఆ తర్వాత 2019లో వచ్చిన మహర్షి ద్వారా సినీరంగంలోకి అడుగు పెట్టింది. మోడల్ గా కెరీర్ ప్రారంభించిన దివి.. 2019లో వచ్చిన మహేష్ బాబు మహర్షి ద్వారా సినీరంగంలోకి అడుగు పెట్టింది.

## బైక్‌ను ఢీకొన్న కారు



**పలాస, జూన్ 17 (వార్త):** పలాస జూనియర్ కళాశాల సమీపంలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. కారును ద్విచక్రవాహనం ఢీకొన్న సంఘటనలో ఒడిశా రాష్ట్రం రామగిరి గ్రామానికి చెందిన సవర జోగారావు, సవర సంతోష్ గాయాలపాలయ్యారు. గొప్పిలి గ్రామం నుంచి ద్విచక్రవాహనంపై వీరు వస్తుండగా ఎదురుగా వస్తున్న కారును బలంగా ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదధాటికి కారు నుజ్జునుజ్జయింది. అందులో ప్రయాణిస్తున్న వారు స్వల్ప గాయాలతో బయట పడ్డారు. క్షతగాత్రులను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించగా మెరుగైన చికిత్స కోసం శ్రీకాకుళం రిమ్స్‌కు తరలిసున్నట్లు వైద్యాధికారులు తెలిపారు. ఎస్ఐ పారినాయుడు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## బాలికపై కుక్కల దాడి



పలాస సీతారామ్ నగర్ కాలనీలో కుక్కల దాడిలో అదే ప్రాంతానికి చెందిన పాతాల మేఘన అనే ఐదేళ్ల బాలిక తీవ్ర గాయాలపాలైంది. బాలికను సమీపంలో ఉన్న సీహెచ్సీకి తరలించి చికిత్స అందించారు. మేఘన తన ఇంటి నుంచి ఆటాడుకోవడానికి ఎదురింటికి వెళ్లే క్రమంలో వీధి కుక్కలు దాడి చేసి ఛాతీ, చేయి, ముఖంపై దాడి చేసింది. స్థానికులు చూసి కుక్కలను తరమడంతో బాలిక చిన్నపాటి గాయాలతో బయట పడింది. ప్రస్తుతం బాలిక ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వైద్యాధికారులు తెలిపారు.



# జీడి రైతు డీలా

- రాని దిగుబడి.. దక్కని గిట్టుబాటు!
- పోరాడుతున్న రైతు సంఘాలు
- పాలకులు, జీడీ వర్తకులకు పట్టని జీడి మద్దతు ధర సమస్య

**పలాస జూన్ 17 (వార్త):** ఉద్దానంలో ప్రధాన జీవనాధారమైన జీడి పంటకు గిట్టుబాటు ధర సమస్య కోసం దశాబ్దాలుగా ఉద్యమాలు జరుగుతున్నాయి. పాలకులు మారుతున్న ఉద్దానం జీడి పంటకు మద్దతు ధర సమస్యకు పరిష్కారం చూపడం లేదు. వజ్రపుకొత్తూరు, మందస, పలాస తదితర మండలాల్లోని వేలాది ఎకరాల్లో జీడి పంట సాగవుతోంది. అప్పులు చేసి వ్యవసాయం చేసిన తాము పండించిన పంటకు తగిన గిట్టుబాటు ధర లేక ఇక్కట్లు పడుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో వైసీపీ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లినా ఫలితం లేకపోయిందని రైతులు వాపోతున్నారు. జీడికి మద్దతు ధర కల్పించాలని ఎన్నికల ప్రచారం సందర్భంగా నారా లోకేష్ దృష్టికి సైతం తీసుకువెళ్లి వినతిపత్రం కూడా ఇచ్చామన్నారు. టీడీపీ ప్రభుత్వమైనా స్పందించి జీడికి మద్దతు, గిట్టుబాటు ధర వచ్చేలా చూడాలని జీడి రైతులు కోరుతున్నారు.



Printed and published on behalf of CHOWDARI and printed at RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam. srikakulam dist. ANDHRAPRADESH STATE 532001 published at RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam dist ANDHRAPRADESH STATE 532001 Editor: Chowdari Pramod E-mail:jatheeyavaartha @gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:016413